ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్
గురువారం 18, డిసెంబర్ 2025





# పోలింగ్ స్టేషన్ ఎదుట బాల్క సుమన్ నిరసన

జైపూర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త

జైపూర్ మండలంలోని మిట్టపల్లిలో పోలింగ్ స్టేషన్ ఎదుట బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు, చెన్నూర్ మాజీ ఎం.ఎల్.ఏ బాల్క సుమన్ తన శ్రేణులతో కలిసి బైఠాయించి నిరసన తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు పోలింగ్ ముగిసింది. మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ చేపట్టే క్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్యాలెట్ బాక్సులను మార్చేందుకు పయత్నం చేశారని ఆరోపిస్తూ పోలింగ్ స్టేషన్ ముందు కూర్చొని తీవ్రంగా నిరసన తెలియజేసిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి.

# ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు



✪ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్, డిసెంబర్ 17, ప్రభాతవార్త

రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లాలో పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం సాలెగూడ గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించి స్టేజ్ ఆర్ఓ లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో రద్దీ లేకుండా చూడాలని, ఓటర్లను వరుస క్రమంలో కేంద్రంలోనికి అనుమతించాలని, మధ్యాహ్నం 1 గంట లోపు వరుసలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమతించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించాలని, మధ్యాహ్నం 2 గంటల నుంచి వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు పూర్తి చేసి ఫలితాలు వెల్లడించాలని తెలిపారు. సర్పంచ్ ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాల వెల్లడి తరువాత ఉప సర్పంచ్‌ను మిగతా 2లో..

# పెన్షన్ భిక్ష కాదు.. అది హక్కు

✦ ఘనంగా జాతీయ పింఛనుదారుల దినోత్సవం ✦ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

నస్పూర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త



"పెన్షన్ అనేది ప్రభుత్వం వేసే బిక్ష కాదు.. అది పెన్షనర్ల హక్కు" అని సర్వోన్నత న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పునిచ్చిన రోజును పురస్కరించుకుని, మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పెన్షన్ భవన్‌లో జాతీయ పింఛనుదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ధరం స్వరూప్ నాకరా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, 1982 డిసెంబర్ 17న నాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వై.వి. చంద్రచూడ్ ఇచ్చిన తీర్పు పెన్షనర్ల జీవితాల్లో వెలుగులు నింపిందని కొనియాడారు. పెన్షనర్ల ఆత్మగౌరవం కోసం న్యాయపోరాటం చేసిన డి.ఎస్. నాకరా, అద్భుతమైన తీర్పునిచ్చిన జస్టిస్ చంద్రచూడ్ సేవలు చిరస్మరణీయమని, వారు యావత్ పెన్షనర్లకు గర్వకారణమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, పెన్షనర్ల పట్ల వ్యతిరేక విధానాలను అవలంబించడం శోచనీయమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రకాల జబ్బులకు, అన్ని ఆసుపత్రుల్లో వైద్యం అందించేలా మిగతా 2లో..

# అడెల్లి మహాపోచమ్మ వద్ద మండల పూజ

సారంగాపూర్, ప్రభాతవార్త:

మండలంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంమైన అడెల్లి మహాపోచమ్మ విగ్రహ పునఃప్రతిష్టాపన జరిగి బుధవారం నాటికి 41 రోజులు పూర్తైంది. పూజా కార్యక్రమంలో భాగంగా జంతు బలి నిలిపివేశారు. పూజా కార్యక్రమాలలో మండలకు ప్రత్యేకమైనది. ఈ సందర్భంగా ఆలయలో మండల మిగతా 2లో..



# సిఐతో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే వాగ్వాదం



ఆసిఫాబాద్, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మూడో విడత ఎన్నికల్లో భాగంగా రాజంపేట గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రానికి సమీపంలోని ఎమ్మెల్యే కోవలక్ష్మి నివాసం వద్ద ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున గుమ్మిగా ఉండడంతో సిఐ బాలాజీ వరప్రసాద్ అక్కడికి చేరుకొని అందరిని చదరగొట్టారు. ఈ విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే కోవలక్ష్మి అక్కడికి చేరుకొని 100 మీటర్లకు దూరంగా ఉన్నవారిని హెచ్చరించడం తగదని సిఐతో అన్నారు. వెంటనే ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని లేకపోతే రోడ్డుపై బైఠాయిస్తామని హెచ్చరించారు. అధికార పార్టీకి చెందిన నాయకులను చెదరగొట్టకుండా తమ పార్టీకి చెందిన వారిని చెదరగొట్టడం ఏంటని ప్రశ్నించారు.

# పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

– బజార్‌హత్నూర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త



# పచ్చని వాతావరణంలో గ్రీన్ పోలింగ్ కేంద్రం



పచ్చ తోరణంతో గ్రీన్ పోలింగ్ కేంద్రం



అంకుసాపూర్‌లో వృద్ధురాలిని ఓటువేయడానికి తీసుకొచ్చిన సిబ్బంది,కార్యదర్శి సంధ్య

**ఆసిఫాబాద్ డిసెంబర్ 17, ప్రభాతవార్త :**

రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 3వ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని అంకుశాపూర్, కోసిని గ్రామపంచాయతీలలో తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా గ్రీన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం జరిగిన 3వ విడత ఎన్నికలలో భాగంగా అంకుసాపూర్, కోసిని గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన గ్రీన్ పోలింగ్ కేంద్రాన్ని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా నీటి కుండలు, సాంప్రదాయ అలంకరణలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. అంకుశపూర్ గ్రామపంచాయతీలో 88 శాతం, కోసిని గ్రామపంచాయతీలో 81 శాతం పోలింగ్ నమోదు అయిందని తెలిపారు. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి ఫలితాల వెల్లడి తరువాత ఉపసర్పంచ్ ఎన్నిక ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని తెలిపారు. గ్రీన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి, బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నుకోవాలని, ఈ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా 3వ విడత ఎన్నికలు జరుగుతున్న ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి, కాగజ్ నగర్ మండలాల పోలింగ్ సరళిని ఎన్నికల పరిశీలకులు శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. పోలింగ్ అధికారులకు సూచనలు జారీ చేస్తూ పోలింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి, ఉప సర్పంచ్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని తెలిపారు. 3వ విడతలో 104 గ్రామపంచాయతీ సర్పంచ్, 744 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అడెల్లి మహాపోచమ్మ వద్ద మండల పూజ

(మొదటిపేజీ తరువాయి)

పూజా కార్యక్రమం గురు మంచిలి చంద్రశేఖర వర్మ, వేద పండితుల ఆధ్వర్యంలో కొనసాగింది. ఉదయం 8 గంటల నుండి భగవత్ ప్రార్థన, గోపూజ, విశేష సంకల్పం, శ్రీ మహాగణపతి, పూజ స్వస్తి పుణ్యహవాచనం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, వాస్తు మాతృక, యోగిని క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతోభద్ర మండల ఆరాధన, అష్టోత్తర కళిశాభిషేకం, చండీ పారాయణం, అగ్ని, ప్రతిష్ట స్థాపిత దేవత హోమం, సుక్త మూల మంత్ర హోమం, సంభార హోమం, బలి ప్రధానం, పూర్ణ హుతి, కుంభ ప్రోక్షణ, హారతి మంత్రపుష్పం, మహా ఆశీర్వచన కార్యక్రమాలు మొదలగునవి నిర్వహించారు. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త అల్లోల మురళీధర్ రెడ్డి, అల్లోల సురేందర్ రెడ్డిలకు ఆలయ చైర్మన్ భోజాగౌడ్, ఆలయ కార్యనిర్వాధికారి భూమయ్య ప్రత్యేకంగా శాలువాలతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ అయిర నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, పాకాల రామచందర్, బోల్లోజి నర్సయ్య, మాజీ ఆలయ చైర్మన్ రాజేశ్వర్, మాజీ సర్పంచ్ రాజేశ్వరరావు, ఆలయ ధర్మకర్తలు, అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ భిక్ష కాదు.. అది హక్కు

(మొదటిపేజీ తరువాయి)

హెల్త్ కార్డులను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సహనాన్ని పరీక్షించకుండా, జేఏసీతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. 2024 తర్వాత పదవీ విరమణ చేసిన వారికి తక్షణమే పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులన్నింటినీ వెంటనే మంజూరు చేయాలని, పెన్షనర్ల సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వేడుకల్లో భాగంగా సీనియర్ పెన్షనర్లు కె. నారాయణ, వి.ఎల్. నరసింహులను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పెన్షనర్లు ఒకరికొకరు దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షుడు కె. సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కైరం జనార్దన్, జిల్లా ఉపాధ్యక్షులు బి. సత్యనారాయణ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్, నాయకులు కె. జగదీశ్వర్, ఎన్. రామన్న, కె. హనుమంతరావు, ఆండాలమ్మ, కె. నాగేశ్వర్, కె. వైకుంఠం, పి. పాపారావు, పి. తిరుపతి, బి. రాజమోళి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

మండల కేంద్రంలోని మూడవ విడత సర్పంచ్ ఎన్నికలు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సజావుగా సాగింది. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా, ప్రత్యేక అధికారి మోహన్, రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవో కే శ్రీనివాస్, ఎమ్మార్వో శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## బొక్కల గుట్టలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి, పులిమడుగులో రెబల్ అభ్యర్థి విజయం

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

బుధవారం మూడో విడత సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మందమర్రి మండలం లోని బొక్కల గుట్ట గ్రామ పంచాయతీలో మాజీ ఎం.పి.పి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, బోలిశెట్టి కనకయ్య బలపర్చిన అభర్థి మాసు శ్రీనివాస్ ఘన విజయం సాధించాడు. బొక్కల గ్రామానికి సంబందించి 8 వార్డులలో మాసు శ్రీనివాస్ వర్గం 5 వార్డ్ లను కైవసం చేసుకోగా ఇతరులు 3 వార్డులలో గెలుపొందారు. పులిమడుగు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి భూక్యా బుజ్జి 137 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు, బుజ్జి వర్గం 8 వార్డులలో 7 వార్డులను కైవసం చేసుకోగా, ఇతరులు ఒక వార్డ్ గెలిచారు.

## స్వతంత్ర అభ్యర్థి కాంగ్రెస్‌లో చేరిక

**సారంగాపూర్, డిసెంబర్17, ప్రభాతవార్త:**



మండలంలోని యాకర్పల్లి గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన వడ్లకొండ దివ్య నిర్మల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీహరిరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జి కూచాడి శ్రీహరిరావు అన్నారు. సారంగాపూర్ మండలం యాకర్‌పల్లి గ్రామంలో రెండవ విడత సర్పంచ్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్‌గా గెలిచిన వడ్లకొండ దివ్య నవీన్ మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోకపోవడంతో గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే గ్రామాల్లో అభివృద్ధి తిరిగి మొదలైందని, రెండేళ్ల నుంచి గ్రామాల్లో అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ అయిర నారాయణ రెడ్డి, మార్కెట్ చైర్మన్ అబ్దుల్ ఆది, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లోజి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## తొలి సారి ఓటు హక్కు వినియోగించిన 80 ఏళ్ల వృద్ధుడు

**ఆదిలాబాద్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:**




తలమడుగు మండలం భరంపూర్ జడ్పీ హై స్కూల్ పోలింగ్ కేంద్రంలో బోలపతి భూమన్న(80) తన తొలి పంచాయతీ ఎన్నిక ఓటు హక్కును వినియోగించారు. ఈ ప్రత్యేక సందర్భానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. భూమన్న మాట్లాడుతూ ఈ హక్కును వినియోగించడం ద్వారా గౌరవం, సంతోషం పొందుతున్నాను. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు విలువైనదని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈ సందర్భంపై అభినందనలు తెలిపారు. 80 ఏళ్ల వృద్ధుడు తొలి సారి పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించడం గొప్ప ఘనత ఇలాంటి సందర్భాలు ప్రజాస్వామ్యానికి గౌరవం కలిగిస్తాయి అని చెప్పారు. భరంపూర్ గ్రామంలో గత 69 సంవత్సరాలుగా ఏకగ్రీవంగా పంచాయతీ సర్పంచ్‌గా సేవలందించిన నేపథ్యంలో, భూమన్న మొదటిసారిగా ఓటు హక్కు వినియోగించడం మరింత ప్రత్యేకతనిస్తుంది. గ్రామస్తులు ఈ ఘట్టాన్ని సంతోషంగా స్వీకరించారు.



## అడెల్లి సర్పంచును సన్మానించిన ప్రముఖులు

**సారంగాపూర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

మండలంలోని అడెల్లి గ్రామానికి నూతనగా సర్పంచ్‌గా ఎన్నికైన దండు సాయన్నను మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, ఆలయ ఈవో భూమయ్య, ఆలయ చైర్మన్ భో జగౌడ్‌లు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించినారు. ఈ కార్యక్రమంలో అయిర నారాయణ రెడ్డి, సారంగాపూర్ సర్పంచ్ కోనేరు భూమన్న, నాయకులు, ఆలయ ధర్మకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట్ సర్పంచ్‌గా బుర్స పోచయ్య

**ఆసిఫాబాద్, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



జిల్లా కేంద్రంలోని రాజంపేట పంచాయితీలో బుధవారం నిర్వహించిన ఎన్నికల్లో సర్పంచి పీఠంను బీఆర్ఎస్ ను వరించింది. 2024లో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ నుండి రాజంపేటను విడదీసి ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేశారు. ఈ పంచాయతీకి ఎస్టీ రిజర్వేషన్ కేటాయించారు. 1964 ఓట్లు కలిగి ఉన్న ఈ పంచాయతీలో పది వార్డులు ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బుర్స పోచయ్య తన సమీప అభ్యర్థి నాంపల్లి శంకర్ పై 261 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బీఆర్ఎస్ అభ్యర్థి బుర్స పోచయ్య కు 654 ఓట్లు రాగ, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి నాంపల్లి శంకర్ కు 393, బీజేపి బలపరిచిన అభ్యర్తి మాడవి శ్రీనివాస్ కు 229 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 59 ఓట్లు వచ్చాయి. చెల్లని ఓట్లు 55 వచ్చాయి.

## గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాల్లోకి..

**ఉట్నూర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



మండలంలోని శ్యామ్ నాయక్ తండా గ్రామపంచాయతికి నూతనంగా ఎన్నిక అయినా సర్పంచ్ జాదవ్ కౌసల్యను ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ పార్టీ కండువాలు కప్పి అహ్వానించారు. బుధువారం ఎమ్మెల్యే మాట్లాడుతూ డిఈడి చదువుకుంటూ చిన్న వయస్సులోనే తన గ్రామ అభివృద్ధి కోసం రాజకీయంలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యువత చదువుతో పాటు గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాల పై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ధరం స్వరూప్ నకార చిత్రపటానికి పూలమాల వేస్తున్న విశ్రాంత ఉద్యోగులు



విశ్రాంత ఉద్యోగి తిరుపతిరెడ్డిని సన్మానిస్తున్న వాకర్స్ హెల్త్ క్లబ్ సభ్యులు

# పింఛనుదారులను గౌరవించడం సామాజిక బాధ్యత

**- ఘనంగా జాతీయ పింఛనుదారుల దినోత్సవం - విశ్రాంత ఉద్యోగి తిరుపతిరెడ్డికి సన్మానం**

**నస్పూర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి రేపటి పింఛనుదారుడేనని, సీనియర్ సిటిజన్లు, పింఛనుదారులను గౌరవించడం ప్రభుత్వాల, సమాజం కనీస బాధ్యతని కలెక్టరేట్ ఏరియా వాకర్స్ హెల్త్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్, ప్రధాన కార్యదర్శి కస్తూరి నాగేశ్వరరావు అన్నారు. జాతీయ పింఛనుదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ ఏరియా వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత అటవీ శాఖ సూపరింటెండెంట్, టీఎన్జీవోస్ మాజీ మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు తిరుపతిరెడ్డిని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి, ఉద్యోగ బాధ్యతల్లో వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. వృద్ధాప్యంలో పింఛనుదారులు గౌరవప్రదమైన, ప్రశాంతమైన జీవనాన్ని సాగించేలా చూడాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులు, ముఖ్యంగా నేటి యువతపై ఉందని గుర్తుచేశారు. వారికి అన్ని విధాలా సహకరిస్తూ, వారి హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ హెల్త్ క్లబ్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, సిజ్జు, వెంకటేశం, వియాన్, ప్రేమ్, రమేష్ మరియు ఇతర వాకర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు.

### విశ్రాంతి ఉద్యోగుల ఆధ్వర్యంలో..

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో బుధవారం విశ్రాంతి ఉద్యోగుల ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే ఘనంగా నిర్వహించారు. ముందుగా పెన్షన్ కోసం పోరాడిన ధరం స్వరూప్ నకార చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం.జయదేవ అబ్రహాం మాట్లాడుతూ నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పింఛన్ దారులందరూ పెన్షన్ పొందుతూ ప్రశాంతమైన జీవితం గడుపడం వెనుక స్వర్గీయ ధరం స్వరూప్ నకారా చేసిన కృషి, కొనసాగించిన న్యాయ పోరాటం చిరస్మరణీమని అన్నారు. అంతేగాకుండా ఖగపెన్షన్ అంటే భిక్ష కాదూ.. ప్రభుత్వం ఇచ్చే దయా ధర్మం కాదూ.. పెన్షన్ ఒక హక్కు, దానిని చెల్లించవలిసిన భాద్యత ప్రభుత్వాలదేౌౌ అనీ అద్భుతమైన తీర్పు నిచ్చి పెన్షనరలందరికి న్యాయం చేసిన సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ వై వీ చంద్రచూడ్ పెన్షన్ పొందుతున్న యావత్ పెన్షనర్లందరికీ చిరస్మరణీయులు, అట్టిహక్కును విశ్రాంత ఉద్యోగులందరూ కాపాడుకోవాల్సి న సమయము ఆసన్నమైనదని తెలిపినారు. ఈ కార్యక్రమములో కార్యదర్శి ఎం శివ ప్రసాద్, రాజేంద్రప్రసాద్, అంకయ్య, అన్వర్ అహ్మద్, కె.నరసయ్య, మురళీధర్ రావు కె. పురుషోత్తం కుమార్ బి.నర్సయ్య, కిషన్ కుమార్, రామయ్య మురారి, నారాయణ,శివలింగం, సలీం, రామయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న ఈస్గాం ఆలయ హుండీ లెక్కింపు

**కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఈస్గాం గ్రామంలోని శివమల్లన్న స్వామి దేవాలయ హుండీలను ఈనెల 19న లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వేణుగోపాల్ గుప్తా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించే హుండీ లెక్కింపు కార్యక్రమానికి ఆలయ సిబ్బంది, ఆసక్తి గల భక్తులు పాల్గొనాలని పేర్కొన్నారు. అదే విధంగా అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు షష్టిబోనాల సందర్భంగా భక్తులు సమర్పించిన బియ్యం,బెల్లం బహింగ వేలం ద్వారా విక్రయించడం జరుగుతుందని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, చిరునామా ధృవీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్ జిరాక్స్ పత్రాలు సమర్పించాలని అన్నారు. వేలంపాటుకు ముందు నిర్ణయించిన డిపాజిట్ బియ్యంకు రూ. 10వేలు, బెల్లంకు రూ. 5వేల నగదులను చెల్లించాల్సి ఉంటుందన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఏ టీ డి ఓ

## నాణ్యమైన భోజనం వడ్డించాలి

**- ఉట్నూర్ ఏటీడీఓ సదానందం**

**ఉట్నూర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**

హాస్టల్‌లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని ఉట్నూర్ ఏటీడీఓ పి. సదానందం అన్నారు. బుధవారం మండలంలోని కేబీ కాంప్లెక్స్ డిగ్రీ కాలేజ్ పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లోని పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల గురించి ఆరా తీసి భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఐటీడీఏ ఫల్స్ యాప్ పై వార్డెన్ అమిత్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏటీడీఓ సదానందం మాట్లాడుతూ హాస్టల్ లో ఉండే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టేలా చూడాలన్నారు. రోజు వారిగా భోజన వివరాలను ఐటీడీఏ ఫల్స్ యాప్ పై వివరాలు అప్లోడ్ చేయాలన్నారు. ఆయన వెంట వార్డెన్ అమిత్, సిబ్బంది ఉన్నారు.

## జనవరి 4న నస్పూర్ పద్మశాలి సంఘం, ఆలయ కమిటీల ఎన్నికలు

**- వివరాలు వెల్లడించిన అధ్యక్షుడు చిలగాని బొడ్డయ్య, సిరిపురం రామన్న**

**నస్పూర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

నస్పూర్ పద్మశాలి సంక్షేమ సంఘం, శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత దేవాలయ కమిటీ నూతన కార్యవర్గ ఎన్నికను జనవరి 4వ తేదీన నిర్వహించనున్నట్లు పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలగాని బొడ్డయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిపురం రామన్న తెలిపారు. బుధవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుత కమిటీల కాలపరిమితి ముగిసిన దృష్ట్యా, పాత కార్యవర్గాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. నూతన కమిటీల ఎంపిక ప్రక్రియను మంచిర్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గాధాసు బాబు, గౌరవాధ్యక్షులు గడ్డం సుధాకర్, మందమర్రి పట్టణ అధ్యక్షులు చిలగాని సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వివరించారు. వచ్చే నెల 4వ తేదీన ఉదయం 10 గంటలకు స్థానిక శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత దేవాలయ ప్రాంగణంలో ఈ ఎన్నిక ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. పద్మశాలి కుల బాంధవులు, స్థానిక భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతన కమిటీల ఎంపిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వేముల సురేష్, చిప్ప రాజబాబు, కొండ శ్రీనివాస్, కుందారపు రమేష్, శరవందం, దేవసాని నాగరాజు, పాటేటి శంకర్, కుసుమ శంకర్, కుందారపు రాములు, సట్కూరి రవీందర్, కుంట రామన్న, ఆడేటి రాజన్న, జక్కెన సర్వేశం తదితరులు పాల్గొన్నారు.




వివరాలను వెల్లడిస్తున్న పద్మశాలి సంఘం, ఆలయ కమిటీ బాధ్యులు




పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మల్టీ జోన్ వన్ ఐజీ చంద్ర శేఖర్ రెడ్డి

## ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీస్ అధికారులకు పలు సూచనలు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం మల్టీ జోన్ వన్ ఐజీ చంద్ర శేఖర్ రెడ్డి రెబ్బెన మండలంలోని గోలేటి సింగరేణి కాలరీస్ హై స్కూల్, ఆసిఫాబాద్ మండలంలోని మోతుగూడ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఏఎస్పీ చిత్తరంజన్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, పోలింగ్ సిబ్బంది నిర్వహణ, పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకుంటున్న చర్యలను సమగ్రంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం నెలకొనేటట్లు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు అధికారులకు, పోలీస్ సిబ్బందికి ఇచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేస్తూ, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎస్హెచ్ఓ బాలాజీ వరప్రసాద్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న లెప్రసి డబ్బులు వెంటనే చెల్లించాలి

**- సీఐటీయు ఆధ్వర్యంలో జిల్లా వైద్యశాఖధికారికి వినతిపత్రం**

**- దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి**

**మంచిర్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఆశ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న లెప్రసీ డబ్బులు చెల్లించాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ అనితకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల ఆశ వర్కర్లకు వేతనాలు చెల్లించడం ఆలస్యం చేస్తుందన్నారు. గతంలో హైదరాబాదులో కోఠి కమీషనర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేసిన సందర్భంగా అధికారులు ఇచ్చిన హామీలు నేటికి అమలు చేయలేదన్నారు. ప్రతి సంవత్సరం లెప్రసీ, ఎండీఏ సర్వేలు చేపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, వాటికీ సంబంధించిన డబ్బులు మాత్రం చెల్లించడం లేదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు, శోభ ఆశ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, అరుంధతి జిల్లా ఉపాధ్యక్షురాలు, సువర్ణ జిల్లా సహాయ కార్యదర్శి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు